కథానిక:

రాలిన పువ్వులు

"అమరేంద్ర"

ఆ తలుపులకి ఎప్పుడు తాళంపడిందో ఎవరికీ తెలియదు. వాటిని తెరిచే సాహసం కలవాళ్ల ఇంత వరకూ పుట్టనేలేదు.

ఆ తలుపులు ఇక ఎప్పటికీ తెరుచుకోరాదని కాలం శాసించిం దేమో ననిపిస్తుంది. పలుగులతో పొడిచినా పగలని ఆరాశాసి తాళన్ని కాలమే బిగించిం దేమో. ఆ బిగుసుకుపోయిన ఇనపతలుపుల చాటున ఎవ్వరికీ తెలియని మహారహస్య మేదైనా దాగివుందేమో ?

ఏమో, ఎవరికితెలుసు ? దగ్గరికి పోవటమంటేనే అందరికీ హడలు ! మైలుదూరంనుంచే అంతా వెనక్కి తిరుగుతారు. ఒక్కళ్ళకీ అడుగు ముందుకి పడదు.

పరంజా గూళ్ళలో కాపురంచేసే గుడ్లగూబలూ, చీకటికోణాలలో తలకిందులుగా వేళ్లాడే గబ్బిలాలూ తప్ప ఆ కఠోరమైన మౌనాన్ని భంగం చెయ్యగల వాళ్లు ఇంకెవరూ లేరు.

అడివిలాగా పెరిగిన జిల్లేడుచెట్లూ, పిచ్చి మొక్కలూ, కందకంలోకి కూలిపోయిన పాతగోడలూ, కూలిపోయిన బురుజులూ, నేలమీద వాలటానికి ఎదురు చూస్తున్న దర్వాజాలూ....అన్నిటినీ ఆవరించిన భయంకరమైన విషాదంతో నిండిన మౌనం.

అస్తమించే సూర్యుని అరుణకాంతులలో, జలదరింపజేసే కీచురాళ్ళరొదలో, అలుముకునే మునిమునిచీకటిలో ఆ పాడుబడ్డ కోటకేసి చూస్తే చాలు, గుండె తక్కున ఆగిపోతుంది. పరిసరమంతా భయంతో కంపిస్తున్న ట్లుంటుంది.

తనకేసి చూస్తే చాలు, ఆ కోట ఏదో చెప్పలేని శక్తితో మన మనసుని తన గుప్పెట్లో చిక్కించుకుంటుంది. వద్దని ఎంత బతిమాలినా వినదు. విను, విను, వినకపోతే వదిలిపెట్ట నని గుప్పెట్లో బిగబట్టి నొక్కుతుంది. అర్థంకాని ఆవేదనతో, ఆందోళనతో హృదయాన్ని బద్దలుకొడుతుంది.

అందుకనే సంజవేళలో ఎవరూ ఆ కోటఛాయలకైనా పోరట !

ఆ సంగతి నాకేంతెలుసు ? నేను పోవల్సిన వూరు చాలా దూరముంది. దారికూడా తప్పిన ట్లున్నాను. మసక చీకటి దిక్కుల కళ్లలో కాటుకలుపెట్టింది. ఇంకొక్క అడుగైనా నడిచే ఓపిక లేదు. కూడా తెచ్చుకున్న పళ్లు తినేసి ఆ రాత్రికి ఆ కొండమీది మంటపంలో కాలక్షేపం చేద్దా మనుకున్నాను. తెల్లారినాక లేచి, దారి కనుక్కోవచ్చును.

పైపంచ పరుచుకుని నడుము వాలుద్దా మనుకుంటున్నాను. దారిబడలికకి కాస్సేపు కళ్ళుమూసుకు పడుకోవా లనిపిస్తోంది. ఇంతలో మసకచీకటిలో నల్లటి పీడలాగా పడమటి దిక్కుకివాలే ఆకాశాన్ని అంటుకుంటూ పడిపోయిన గుట్ట గీవురు గావురు మనే విరీతధ్వనులలో నా కంటపడి నన్ను గజగజలాడించింది ఆమాంతగా లేచికూచున్నాను. రెప్ప వాల్చకుండా చూశాను. నన్నెవరో కదలనీకుండా గట్టిగాపట్టుకున్న ట్లనిపించింది అక్కడినుంచి కదలాలనే కోరికైనా కలగలేదు. అల్లాగే చకితిలబడ్డాను. మెల్లిగా నక్షత్రాలొక్కొక్కటీ తొంగిచూసినై. ఆకాశమంతా చుక్కల వెలుతురు ముగ్గులతో నిండిపోయింది. కనిపించింది-రాళ్ళగుట్టకాదు; పాడుబడిన గోడలూ, కూలిపోతున్న వాకిళ్లూ నీడల్లాగా కనబడినై.

అసలు పాడుబడ్డ కట్టడాలలో ఏదో వింతశక్తులు వుంటవి. అవి మనమనసుని తెలియని నిరాశతో, నిస్పృహతో, దుఃఖంతో నింపివేస్తయ్. "మనిషీ, 'నీ ఆశలూ,' నీ ఆశయాలూ, నీ కలలూ అన్నీ ఇంతే, ఇంతే !"అని అరుస్తూ మన గుండెని చీల్చివేస్తయ్.

అందుకో ఈ శిథిలమైన కోటకేసి చూడటంతోటే నా గుండె ఝల్లుమంది. అక్కడ ఉండలేను. అక్కడి నుంచి కదలిపోనూ లేను. ఈ దుర్భరమైన అసహాయస్థితిలో బిక్కు బిక్కుమంటూ రెప్పవాల్చకుండా కూచున్నాను. ఎంతరాత్రయిందో తెలియదు. కళ్ళు భగ్గుమంటున్నయ్. కాని రెప్ప మూతపడదు. క్షణమైనా కన్ను మరిగితే ఎంతబాగుండును ! నిద్ర అనేది రావాలేకాని అది తుది నిద్రఅయినా నాకేమీ అభ్యంతరంలేదు. ఈ జాగరణం దుస్సహంగావుంది. ఆరాత్రి నిద్రకి నామీద అంత నిర్దయ ఎందుకో ? అంత విరోధ మెందుకో ?

వేటకాడి వలలో చిక్కుకుని పారిపోవటానికి పెనగులాడే లేడిలాగా నా గుండె తన్నుకోసాగింది. ఆ శిథిలాలలో ఏదో వింతచైతన్యం స్పందిస్తున్నది. ఆ శిథిలాలలో రాయి రాయికీమధ్య దాగి అణగిపోయిన తీరనికోరికలూ, కూలినకలలూ, రాలినవలపులూ, గతకాలంలో కలసిపోయిన సుఖదుఃఖాలూ.... ఎన్నో ఎన్నో. ఏవో, ఏవో ఒక్కసారిగా రెక్కలాడిస్తూ నా చుట్టూ ముసురుకోవటం మొదలుపెట్టినై. ఆ రొదలో ఉక్కిరి బిక్కిరై పోతున్నాను. ఇంతలో........

చిరునవ్వుల కిలకిలలూ, ఆభరణాల గలగలలూ, చెదరిన అలల కలకలలూ, అస్ఫుటంగా, స్ఫుటంగా, ప్రస్ఫుటంగా వినిపించి పులకించిపోయాను.

ఎదురుగా నీళ్ళని చేతులతో ఒకరిమీది కొకరు విలాసంగా చల్లుకుంటూ, కేరింతలు కొడుతూ జలక్రీడ లాడుతున్న రాణివాసపు చెలికత్తెలు కనువిందుగా కనిపించారు; వాళ్ళమధ్య తన నీడని నీటి అలల్లో తనివితీరకుండా చూసుకుంటూ మురిసిపోతున్న రాణి.

వాళ్లు నా అలికిడివిని పారిపోతారేమో ననీ, నన్ను చూసి దండిస్తారేమో ననీ మంటపం స్తంభం చాటున నక్కి కూచుని రెప్పవాల్చకుండా చూస్తున్నాను.

పెండ్లికుమార్తె ఎలిజబత్ రాకుమారి, పెండ్లి కుమారుడు ఫిలిప్ మౌంటు బాటన్. పెండ్లి ఈ నవంబరులో జరుగుతుంది.

ఆ సందడి అంతా ఒక్కసారి ఆగిపోయింది. రాణి గొంతెత్తి "శంపా !" అని పిలిచింది. చెలికత్తెల గుంపులోనుంచి ఒక త్రిలోకసుందరి, భువనమోహిని, ముందుకువచ్చి వినయంగా తలవంచి "దేవీ, ఏమిటి సెలవు ?" అంది.

"నీలాటి అందకత్తె ముల్లోకాలలోనూ లేదనికదూ నీ గర్వం?" అంటుంటే రాణిపెదవులు కోపంతో వణికినై ముఖం జేవురించింది. అణుచుకోలేని ఆవేశంతో శరీరం వణికిపోయింది.

శంప వంచిన తల ఎత్తకుండా, పెదవి కదపలేక వెల వెల బోతూ పాలరాతి ప్రతిమ లాగా నిలబడిపోయింది.

చెలికత్తెలు విస్మయంతో రాణికేసీ శంపకేసీ బెదురు చూపులు చూశారు. ఏమీ తెలుసుకోలేక భయంతో వెలవెలపోతూ నిలబడిపోయారు.

"శంపా, కాచుకో ! ఇంకెంతోసేపు పట్టదులే. ఇంకెంతోసేపు పట్టదులే" అంటూ ఒక్కు క్కి రాణి గబగబా అంతఃపురంవేపు అడుగులువేసింది. దారిలో మందారాలూ, పారిజాతాలూ, రాణిగారి దారికి అడ్డం వచ్చి "కొంచెం నిదానించు" అని మౌనంగా విన్నవించుకున్నయ్. వినిపించుకోకుండా రాణి తుపాను గాలిలాగా చరచరా సాగిపోయింది, పరిచారికలందరూ చకచకా రాణి అడుగుల్లో అడుగులేస్తూ వెంటనడిచారు.

శంప ఒంటరిగా దిగబడిపోయింది. ఎడతెరిపిలేని ఆలోచనలతో, సంశయాలతో ఆమెమనసు సుడితిరిగిపోతోంది. నల్లటి మబ్బులాగా భయం శంపముఖంలో అలుముకుపోతోంది. రాణిగారికి ఎందు కింత అకారణమైన ఆగ్రహం ! ఆమె మాటల్లోని బెదరింపుకు అర్థమేమిటి? తడబడుతూ, బెదురుతూ అడుగులువేసింది. ఏదో ఆపద రాబోతున్నదని ఆమెమనసు పసిపట్టింది. బరువుతో అడుగుతీసి అడుగువేస్తుంటే రసాతలానికి అణగారి పోతున్నట్లుంది.

గుబురుగా పెరిగిన పొదలోంచి మధురమైన స్వరంతో "శంపా !" అన్న పిలుపు వినిపించింది. శంప ప్రాణం లేచివచ్చింది. ఎండాకాలంలో బీటలు వారినపొలాలు తొలకరి చినుకుల అలజడికి పులకించినట్లుగా శంపహృదయం ఈ పిలుపు విని పొంగిపోయింది.

శంప మారు పలకలేదు. ముఖమంతా విషాదచ్ఛాయలతో చిన్నబోయింది. చెప్పలేని బెదురుతో పెదవులు గజ గజ వణికిపోతున్నయ్. "శంపా, మాట్లాడవేం ? సంగ తేమిటి ? పలుకే బంగారమైపోయిందే? నీ చంద్రుడిమీద అలక వచ్చిందా ? చెప్పు శంపా ? నీ మౌనం భరించలేకుండా వున్నాను...." అంటూ, పదహారు కళలూనిండిన చంద్రుడిలాగా మెరిసే తరుణమూర్తి ఒకడు శంపచేతులు పుచ్చుకుని దీనంగా బతిమాలటం మొదలుపెట్టాడు.

వాన వెలవగానే గాలిఊపుకి చిగురుటాకుల కొనలనుంచి చినుకులు జలజల రాలినట్లుగా శంప కళ్ళల్లోంచి కన్నీరు రాలింది. పెగుల్చుకుని చివరికి "రాణీగారికి కోపంవచ్చింది. కాచుకోమన్నారు. ఇంకెంతోసేపు పట్ట దన్నారు. ఏమిటో తెలియకుండా వుంది మనసు మనసులో లేదు" అనగలిగింది

చంద్రుడి హృదయవీణలోని తారలన్నీ ఒక్కసారిగా రంగున తెగిపోయినై ముఖంలో కత్తి వేసినా నెత్తురుచుక్కలేదు "ఏ మన్నది శంపా ? కాచుకో మన్నదా? ఇంకెంతోసేపు పట్ట దన్నదా ? ఇక సమయంలేదా ?" అని దీనంగా అరిచాడు.

ఈ కలవరానికి కారణంతెలియక శంప అమాయకంగా "ఎందుకంత కలవరం రాజా ?" అని అడిగింది. "తెలియదా శంపా, తెలియదా ? అయ్యో.. ఇంక సమయంలేదా ? ఏదీ చివ సారి నీ ముఖాన్ని తనివితీరా చూడనీ శంపా, ఏ మన్నారు ? ఇంకెంతోసేపు పట్టదా ?" అంటుండగానే ముసుగులు వేసుకున్న భటులు తళ తళలాడే కత్తులతోవచ్చి చంద్రుణ్ణి చుట్టేసి కాళ్లకీ చేతులకీ సంకెళ్లువేసి, కళ్లకి గంతలు కట్టి జలవంతాన గుంజుకుపోయారు. శంపా, శంపా అన్న ఆర్తనాదాలతో దిక్కులు దద్దరిల్లిపోయినై. క్రమంగా చంద్రుడికంఠం దూరంలో తరిగిపోయింది.

కన్నుమూసి తెరిచేలోగా జరిగిన ఈ దారుణానికి తట్టుకోలేక శంప మతిపోయినదానిలాగా "చంద్రా, చంద్రా" అని అరుస్తూ అంతఃపురంలోకి పరుగు తీసింది.

పాషాణమూర్తిలాగా నిలబడి రాణి అద్దంలో చూసుకుంటూ సిగ సింగారించుకుంటోంది. శంప ... కాళ్లని వణికే చేతుల్తో చుట్టేసి చంద్రా చంద్రా ... ఆక్రందించింది. రాణి అద్దంవైపు నిలచి ముఖం ... కుండా "ఏడే నీ చంద్రుడు ? ఏమైపోయాడే పా... ఎవరి నడుగుతావు ? ఎవరికితెలుసు ?" అని వి... నవ్వునవ్వింది.

ఆ నవ్వులోని హాలాహలం శంప గుండెల్లో ... చిచ్చు రగిల్చింది. "రాణీ నువ్వు రక్కసివి ... చివి," అని అరిచింది. పరిచారికలంతా శంపని ... ముట్టి సంకెళ్లువేశారు. శంప జంకలేదు. "రా... చంద్రుడి రక్తంతోకాని నీ దాహం తీరలేదా ? ... మాటమాత్రమైనా చెప్పక పోతివే. నీ ప్రా... రక్షించుకునేదాన్ని కదా ? అంతకంటే ... కావా ? రాక్షసీ ! నా చంద్రుణ్ణి బలికోరావా ! ... చంద్రా ..."

అరుస్తుంటే చెలికత్తెలు ... నొక్కేశారు. కళ్లకి గంతలు ... శారు. "నా దారికి అడ్డు తగులుతావే నువ్వు ? ... నీకు దక్కనిస్తా ననుకున్నావుటే శంపా ? ఎం... దానివి" అని వికటంగా నవ్వింది రాణి. దీన్నికూడా తీసుకుపోయి ఇంకో కోట బురు... కుండాగానే సమాధిచెయ్యండి. వాడి కెదురు... దీనికెదురుగా వాడూ, దీనికోసం వాడూ వాడికో... అరిచి ఏడ్చి చావాలి. అప్పటికిగాని నా మం... రదు. తీసుకుపోండి" అని ఫర్మానా ఇచ్చింది.

శూన్యం....శూన్యం ! అంతాశూన్యం....అంతటా మౌనం....గుండెని కొండలబరువుతో అణిచే మౌనం.

వేకువ వెలుగులో కోకిల కూసింది. కూత 'శంపా' అన్నట్లు వినిపించింది. మారుగా ఇంకో కోకిల 'చంద్రా, చంద్రా' అని కొసరి కూసినట్లు వినిపించింది. క్షణంలో ఈ పిలుపులతో చుట్టూ మామిడిగుబుర్లన్నీ తీగు మన్నయ్.

తెల్లవారినాక లేచి నా దారిన నేను వెళ్లిపోతూ, ఆఖరిసారి కోటకేసి చూశాను. ఎత్తయిన తలుపులూ, బిగించిన పెద్దతాళం. చూస్తుంటే ఆ కోటగోడలూ, బురుజులూ, ఆ పరిసరంఅంతా ఏవో తీరని కోరికలతో, కూలిన ఆశలతో బరువెక్కి పోతున్నట్లు తోస్తోంది.....

ఎందుకో కాలాని కింత దాపరికం? గతించిన మానవుల సుఖ దుఃఖాలను, ఆశనిరాశలను ఎందుకు కాలం తన అగాధమౌనంలో దాచుకుంటుందో ఎవరికి తెలుసు ? ఆరాత్రి మాత్రం కాలం తన మహాగ్రంధంలో ఏదో ఒక పుటలో కొన్నిపంక్తులు మాత్రమే చూపించి అదృశ్యమైపోయింది కాబోలు ! గతకాలం మీది తెర తొలగించటం ఎవరికతరం

విన్డ్సర్ ప్రభు దంపతులు, ఎలిజబత్ రాకుమారి వివాహానికి రావటం అనుమానాస్పదం. డ్యూక్ ఆఫ్ విన్డ్సర్‌కు రాయల్ హైనెస్ బిరుదము, రాజుగారి తర్వాత తృతీయ గౌరవస్థానముఉన్నా, డచెస్‌కు స్త్రీలలో 35 వ గౌరవస్థానం మాత్రమే ఇచ్చారు, అందుచేత ఈ దంపతులు పెండ్లికి రారేమో ననుకొంటున్నారు.